# వీరవాసరంలో నీరాజనాలు

**వీరవాసరం, న్యూస్‌టుడే:** మీకోసం యాత్రలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబునాయుడు వీరవాసరం మండలానికి సుమారు 8 గంటలు ఆలస్యంగా వచ్చినప్పటికీ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. మత్స్యపురి, బొబ్బనపల్లి, వీరవాసరం, పంజావేమవరం, బుధారాయుడు చెరువు, నవుడూరు సెంటర్‌లో సాగిన యాత్రలో చంద్రబాబుకు జనం నీరాజనాలు పట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బరాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ సి.హెచ్.సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు పోలిశెట్టి సత్యనారాయణ(దాసు), మండల పార్టీ అధ్యక్షుడు వీరవల్లి చంద్రశేఖర్, సర్పంచి జవ్వాది సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## భోజనం వద్దన్న చంద్రబాబు

**వీరవాసరం, న్యూస్‌టుడే:** పంజావేమవరం గ్రామంలో 11 గంటల సమయంలో భోజనం చేయాలని చంద్రబాబును కార్యకర్తలు పట్టుబట్టారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ మధ్యాహ్నం భోజన చేయాల్సి ఉంది. కాని రాత్రి భోజన సమయం దాటిపోయింది. నా కోసం మిగిలిన గ్రామాల్లో ప్రజలు ఎదురు చూస్తున్నారు. వారిని ఇబ్బందికి గురిచేయడం నాకు ఇష్టం లేదు. అందుకని తమ్ముళ్లు కనికరించి యాత్ర ముందుకు పోయేందుకు సహకరించండి. ఇంకా కార్యకర్తలు భోజనాలు చేయవలసింది ఉంది. వారికి ఏర్పాట్లు చేయమని సూచిస్తూ ముందుకు సాగిపోయారు.



**వీరవాసరంలో చంద్రబాబుసభకు హాజరైన జనం**